# మనం
## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 13 - జూన్ - 2026 : పేజీలు 8



## జగన్‌ది గొడ్డలి పోటు రాజకీయం... చంద్రబాబుది అభివృద్ధి రాజ్యం

**– శ్రీధర్ రెడ్డి నోరు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దు..**
**ప్రజలు నిజాలను గుర్తిస్తున్నారు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**



**పుట్టపర్తి, జూన్ 12 మనంన్యూస్ :** మోసం, దగా, ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పేటెంట్ హక్కుగా మారిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి విమర్శించారు. వైసీపీ ఆధ్వర్యంలో బుక్కపట్నంలో మాజీ ఎమ్మెల్యే దుద్దెకుంట శ్రీధర్ రెడ్డి చేసిన ఆరోపణలకు ప్రతిస్పందనగా పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తుంటే, వైసీపీ మాత్రం ఇప్పటికీ కక్షసాధింపు రాజకీయాలకే పరిమితమైందని

మిగతా 2లో



## రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే పరిటాల సునీత వినతి
- తిరుపతిలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- మంత్రి లోకేష్ తో పాటు పలువురు మంత్రులతో భేటి
- రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వైసీపీకి కనిపించడం లేదంటూ విమర్శలు

**అనంతపురం, జూన్ 12 మనం న్యూస్ :** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తైన సందర్భంగా రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో తిరుపతిలోని దామినేడులో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటితో పాటు పలువురు మంత్రులతో భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కొత్త సబ్ స్టేషన్లు మంజూరు, పెండింగ్ లో ఉన్న 485 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయడంతో పాటు 1520 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. 366 కిలోమీటర్లు మేర ఎల్.టి. కేబుల్, 161 కిలోమీటర్లు కండక్టర్, 4వేల 8వందల కరెంట్ పోల్స్ మంజూరు చేయాలి కోరారు. అలాగే 6మండలాలలో విద్యుత్తు ఏఈ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. 6సెక్షన్లలో మెరుగైన విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి ఒక్కొక్క సెక్షన్ లో 5 నుంచి 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కారుణ్య నియామకాల గురించి కూడా ప్రస్తావించారు.

మిగతా 2లో

## బాలయ్య గారూ... ఇంకెన్నాళ్లు ఈ సమస్య?

- తమరి దృష్టి కోసం నిరీక్షణగా చూస్తున్న కార్యాలయం
- ఆదాయం ఫుల్ - కనీస సౌకర్యాలు నిల్
- సొంత గూడుకోసం ఏళ్లుగా ఎదురుచూపులు
- అవస్థలు పడుతున్న చిలమత్తూరు సబ్ రిజిస్టర్ ఆఫీస్



మండల కేంద్రానికి 'మణి'పూసలాంటి కార్యాలయం. ఆదాయానికి కొదవ లేని ఆఫీస్. ప్రజల ఆస్తుల రికార్డులను భద్ర పరిచే స్థలం. ఆ మణిహారానికి సొంత గూడు కరువైంది. ప్రభుత్వా నికి భారీ ఆదాయాన్ని అందిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏళ్ల తరబడి అద్దె భవనంలో నెట్టుకొస్తోంది. ప్రస్తుతం కార్యాలయమున్న చోట కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో జనం నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం చిలమత్తూరులో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు చేసినప్పటినుంచి అద్దె భవనంలోనే కాలం వెళ్ళదీస్తోంది. ఓ వైపు భారీ ఆదాయం అందిస్తూ, మరో వైపు ప్రజల ఆస్తుల పత్రాలకు రక్షణ కల్పిస్తోంది. అలాంటి కార్యాయానికి సొంత భవనం లేకపోవడంతో ఇరుకు సందుల్లో కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇక్కడ చిలమత్తూరు, గోరంట్ల మండలాల్లో అన్ని రెవెన్యూ గ్రామాలు, లేపాక్షి, సోమందేపల్లి మండలాల పరిధిలో కొన్ని గ్రామాల ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. అందువల్ల నిత్యం రద్దీతో కళకళలాడుతూ ఉంటుంది. ప్రస్తుతం కార్యాలయం ఉన్న భవనం పాత భవనం. ఇక్కడ దాదాపు 1953 నుంచి ఉన్న రికార్డులు ఉన్నాయి. పాత భవనం కావడంతో రికార్ధుల రక్షణ ప్రశ్నార్థకంగా ఉందని ప్రజల ఆందోళన. మరోవైపు రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే వారిని నిలబెట్టుకూడదని ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వు. అయితే ఇక్కడ అడుగు పెట్టడానికి కూడా స్థలం లేని పరిస్థితి. పనిచేస్తున్న కార్యాలయం లోపల, వెలుపల కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో కార్యాలయంకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు పార్కింగ్ చేయడానికి నిర్ణీత స్థలం లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. కార్లు, ఇతర పెద్ద వాహనదారులు రోడ్డు మీదే నిలబెట్టి కార్యాలయం వద్దకు వెళ్లాల్సివస్తోంది. మరో వైపు మూత్ర విసర్జనకు టాయిలెట్స్ లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే జనం అవస్థ వర్ణనాతీతం. ఈ విషయంలో మహిళల బాధ ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇలా అనేక సమస్యలు నెలకొన్నాయని స్థానికులు ఆందోళనతోపాటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టితోనే సాధ్యం...

చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమే ఒక ప్రత్యేకమనీ, ఈ కార్యాలయమే లేకుంటే చిలమత్తూరు ఒక సాధారణ గ్రామంలా ఉండేదని, అందువల్లే ఒక ప్రత్యేక దృష్టితో చూడాలని కోరుతున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయం కోసం సొంత భవనం వెంటనే నిర్మించాలని వేడుకొంటున్నారు. పక్కా భవనంతోపాటు రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని విన్నవించుకొంటున్నారు.

– చిలమత్తూరు, జూన్ 12, మనంన్యూస్

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**బెలుగుప్ప మండలం కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**బెలుగుప్ప జూన్ 12 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెద్దఎత్తున చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగా, బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, ఎన్రోల్మెంట్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో చేరారు, ఆరో తరగతి, ఏడవ, తరగతి వారిగా ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు ఎంతమంది వచ్చారు, తదితర వివరాలు పాఠశాల హెచ్ఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందులోభాగంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

మిగతా 2లో





## వెన్నుపోటు పాలనపై 'అనంతా'గ్రహం

- 'చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు'పై గళమెత్తిన వైసీపీ శ్రేణులు
- లలిత కళాపరిషత్ వద్ద నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన
- టవర్ క్లాక్ వరకు వైఎస్ఆర్సీపీ శ్రేణుల భారీ ర్యాలీ.. మానవహారం
- కూటమి ప్రభుత్వం దిష్టిబొమ్మతో శవయాత్ర

**అనంతపురం, జూన్ 12 మనంన్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం చంద్రబాబు.. గడిచిన రెండేళ్లలో ప్రజలను వెన్ను పోటు పొడిచిన వైనంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమించింది. వైసీపీ అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం నగరంలో వైసీపీ శ్రేణులు కదం తొక్కాయి. ముందుగా చంద్రబాబు మోసాలకు నిరసనగా లలిత కళా పరిషత్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి నల్లబెలూన్లు ఎగురవేశారు. ఆ

మిగతా 2లో

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని నింపుతాయి

**–రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ టోర్నమెంట్ ప్రారంభం...**
**–ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ 75 ఏళ్లు వజ్రోత్సవాలు..**

**ధర్మవరం అర్బన్, జూన్ 12, మనంన్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉద్దేశాన్ని నింపుతాయని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌ను సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల నుంచి క్రీడా వందనం స్వీకరించిన కలెక్టర్, పోటీల్లో పాల్గొంటున్న

మిగతా 2లో



## జగన్‌ది గొడ్డలి పోటు రాజకీయం... చంద్రబాబుది అభివృద్ధి రాజ్యం

**మొదటిపేజీ తరువాయి....**

అన్నారు. తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతదేహం వద్దనే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణ చేసిన జగన్ రెడ్డి నేడు నైతికత గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇంగితజ్ఞానంతో మాట్లాడాలని సూచించిన పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి అభివృద్ధికి పల్లె కుటుంబం చేసిన సేవలను ప్రజలు బాగా తెలుసని అన్నారు. దుద్దెకుంట శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తనపై 23 కేసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా రాజకీయ కక్షసాధింపుతో ఒక్క అక్రమ కేసు కూడా నమోదు చేయలేదన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్న ఆయన, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కలిపి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను 100 శాతం రాయితీతో అందిస్తున్నామని, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నామని చెప్పారు. సామాజిక పెన్షన్లను గణనీయంగా పెంచి రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నామని, జూలై నుంచి కొత్త పెన్షన్ల మంజూరుకు కూడా శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. విద్యా రంగంలో "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల చొప్పున అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

అమరావతి రాజధానిని అడ్డుకోవడం ద్వారా వైసీపీ రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించిందని విమర్శించిన పల్లె, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి సుమారు 5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో భారీ అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని చెప్పారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ, అమడగూరు మండలంలో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో గుండాయిజం, రౌడీయిజం, అరాచకాలు, అక్రమ కేసులు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలుస్తారని, వైసీపీ విధానాలను తిరస్కరిస్తూనే ఉంటారని పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.

## రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**మొదటిపేజీ తరువాయి....**

ఇటు ధర్మవరం నియోజకవర్గంలోని సమస్యలను కూడా పరిటాల శ్రీరామ్ తరుఫున మంత్రికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాలపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. వెంటనే వీటన్నింటినీ పరిశీలించాలని.. సీఎండీని ఆదేశించారు. అలాగే సీఎండీ కి కూడా రెండు నియోజకవర్గాల తరుఫున వినతి పత్రాలు అందజేశారు. మరోవైపు రెండేళ్ల నమ్మకం బహిరంగసభలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం వైసీపీ నేతల కళ్లకు కనిపించడం లేదని విమర్శలు చేశారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ తో పాటు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెట్టుబడులు కూడా రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్నాయని.. వీటిని జీర్ణించుకోలేకనే వైసీపీ నిరసన కార్యక్రమాలు చేస్తోందన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో కూటమిని గెలిపించారో.. దానిని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**మొదటిపేజీ తరువాయి....**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఈరోజు అన్ని పాఠశాలలు తెరుచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మరింతమందిని చేర్పించాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ ఎడ్యుకేషన్ అధికారి లక్ష్మన్న, ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ సుధామని, మండల డిప్యూటీ తహసీల్దార్, విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## వెన్నుపోటు పాలనపై 'అనంతా'గ్రహం

**మొదటిపేజీ తరువాయి....**

తర్వాత కూటమి ప్రభుత్వం వైఫల్యాలతో పాటు డీఎస్సీ నియామకాల్లో అన్యాయానికి గురైన వారికి సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నగరంలోని టవర్ క్లాక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. అక్కడ మానవహారంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. కూటమి ప్రభుత్వం దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా కాసేపు పోలీసులు, వైసీపీ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం రెండేళ్లుగా సీఎం చంద్రబాబు చేసిన మోసాలను అనంత వెంకటరామిరెడ్డి ఎండగట్టారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయన్నారు. రెండేళ్లు గడిచినా హామీల అమలులో మాత్రం విఫలం చెందాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్‌లో తొలి సంతకం చేసిన డీఎస్సీని అక్రమాలకు నిలయంగా మార్చాన్నారు. తక్షణం డీఎస్సీ నియామకాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు రూ.3 వేల భృతి.. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. 50 ఏళ్లకే ఇస్తామన్న పింఛన్ ఏమైందని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, పోలీసులతో పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగ వర్గాలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రజాప్రతినిధులే అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నకలీ రిజిస్ట్రేషన్లు, భూదందాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హామీల అమలు కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, పార్లమెంట్, నియోజకవర్గ పరిశీలకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని నింపుతాయి

**మొదటిపేజీ తరువాయి....**

క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. 1950 నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన సీనియర్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణుక్యరాజు, ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాశ్, ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పళ్లెం వేణు గోపాల్, ఆర్‌డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికుమార్, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కిశోర్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మవరంలో హాకీ కోర్టు ఏర్పాటుకు అవసరమైన భూసేకరణలో జిల్లా యంత్రాంగం తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన హాకీ కోచ్‌లు, మేనేజర్లు, హాకీ సత్యసాయి జిల్లా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పారదర్శకమైన ఓటర్ల జాబితానే లక్ష్యంగా పనిచేయండి : ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 12 మనం న్యూస్ :** క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్ లకు సర్ పై అవగాహన కార్యక్రమం ప్రతి బూత్ లోను ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు నేడు అనంతపురం పట్టణంలోని ఎస్సార్ గ్రాండ్ లో బ్రహ్మసముద్రం మండలంలోని క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, బూత్ లెవెల్ ఎజెంట్లతో అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిర్వహించారు.. ప్రస్తుతం జరుగుతున్న సర్ కార్యక్రమంలో బీ ఎల్ ఓ అధికారులతో కలసి వారి గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి దొంగ ఓట్లను తొలగించేలా చూడాలని, అంతే కాకుండా పార్టీ బలోపేతం కోసం కొత్త ఓటర్లను చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.






## మాజీ సీఎం జగన్ చేతుల మీదుగా ఈజీ వే టు స్పీక్ ఇంగ్లీష్ పుస్తకావిష్కరణ

**-ద రైజ్ మాస్టర్ రాజశేఖర్ యాదవ్‌కు ప్రత్యేక అభినందనలు**

**గోరంట్ల (తాడేపల్లి న్యూస్ ) జూన్ 12మనం న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ను గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో గోరంట్ల మండలం తమ్మినాయనపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ రాజశేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ యాదవ్ రచించిన ఈజీ వే టు స్పీక్ ఇంగ్లీష్ పుస్తకాన్ని జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

ఇంగ్లీష్ భాషను సులభంగా నేర్చుకునే విధంగా రూపొందించిన ఈ పుస్తకాన్ని పరిశీలించిన జగన్, రాజశేఖర్ యాదవ్ చేస్తున్న విద్యా సేవలను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, యువతలో ఇంగ్లీష్‌పై ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యను అందరికీ చేరువ చేసే ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. ద రైజ్ మాస్టర్ రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఇంగ్లీష్ మాట్లాడటంపై ఉన్న భయాన్ని తొలగించి, ప్రతి ఒక్కరూ సులభంగా నేర్చుకునేలా ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. పుస్తకావిష్కరణ చేసి తనకు ప్రోత్సాహం అందించిన జగన్ మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఇరుపార్టీల నాయకుల వాగ్వివాదం

### పోలీసుల జోక్యంతో సర్దుమనిగిన వివాదం

**కళ్యాణదుర్గం జూన్ 12 మనం న్యూస్:** శాంతంగా ఉన్న కళ్యాణదుర్గం పట్టణంలో గురువారం రాజకీయ కాక ఒక్కసారిగా పెరిగింది. టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య జరిగిన వాగ్వాదం తారాస్థాయికి చేరడంతో, పట్టణ కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లన్నీ ఒక్కసారిగా నినాదాలతో హోరెత్తిపోయాయి. స్థానిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీడీపీ, వైసీపీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో మొదలైన ఈ వివాదం, కాసేపటికే ఘర్షణకు దారితీసేలా మారింది. ఇరు వర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకోవడంతో, పరిస్థితి అదుపు తప్పుతుందేమోనన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమైంది. కొద్దిసేపు నినాదాలతో ఆ ప్రాంతం రణరంగంగా మారింది. ఉద్రిక్తత పెరగడాన్ని గమనించిన పోలీసులు, వెంటనే అప్రమత్తమయ్యారు. కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు సీఐలు ఎస్సై , ఇతర పోలీసు సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులను చెదరగొట్టారు. రెండు వర్గాలకు చెందిన వారిని అక్కడి నుంచి పంపించివేసి, శాంతి భద్రతలను పునరుద్ధరించారు.

## బుక్కపట్నం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలాంజనేయులు



**బుక్కపట్నం, జూన్ 12 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల తహసీల్దార్‌గా బాలాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ బాలాంజ నేయులు మాట్లాడుతూ ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, విధి నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పనిచేస్తానన్నారు. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యలతో ఎప్పుడు వచ్చినా సానుకూలంగా స్పందించి, వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. మండల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని తహసీల్దార్ బాలాంజనేయులు తెలిపారు.

## నందమూరి బాలకృష్ణ క్రికెట్ టోర్నమెంట్‌లో 'కొండూరు-ఎ' జట్టు ఘన విజయం



**లేపాక్షి, జూన్ 12 , మనం న్యూస్:** లేపాక్షి మండల పరిధిలోని కొండూరు గ్రామంలో నందమూరి బాలకృష్ణ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. స్థానిక నాయకులు వీర శేఖర్, గ్రామ సర్పంచ్ సిద్దుల ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో 'కొండూరు-ఎ' జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది.విజేతగా నిలిచిన 'కొండూరు-ఎ' జట్టుకు రూ. 30,000/- నగదు బహుమతితో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన 'కొండూరు-బి' జట్టుకు రూ. 20,000/- నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు బాలాజీ,వీరయ్య, మండల అధ్యక్షుడు అభిలాష్, ఏపీ టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ గౌడ్, ప్రముఖ నాయకులు శివశంకర్ గౌడ్, కొండూరు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకట లక్ష్మి,మమత రెడ్డి,బీజేపీ ఆదిమూర్తి,కొత్తపల్లి జయకృష్ణ రెడ్డి,మారుతి ప్రసాద్ , ఆవుల రెడ్డి ,తిరుమలేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గెలుపోటములను సమానంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్రీడాభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎస్పీని కలిసి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రంగయ్యపై

## ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు

**- సర్ అవగాహన కోసం వస్తున్న అనంతపురం వస్తున్న టీడీపీ నాయకుల బస్సుపై దాడి చేసి అద్దాలు పగలగొట్టిన తోపుదుర్తి గుండాలు**

**- తోపుదుర్తిని, రంగయ్యను అరెస్ట్ చేసే వరకు కదిలేది లేదని ఎస్పీ బంగ్లా ముందు భైటాయించిన తెలుగు తమ్ముళ్ల**



**కళ్యాణదుర్గం జూన్ 12 మనం న్యూస్:** కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు అనంతపురం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో జరుగుతున్న సర్ అవగాహన కార్యక్రమానికి వస్తున్న బస్సులపై రంగయ్య సూచనలతో కురుగుంట సమీపంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దగ్గరుండి తన గుండాల ద్వారా బస్సును ఆపి అద్దాలు పగలగొట్టి ధ్వంశం చేశారని, కళ్యాణదుర్గం పట్టణంలో కూడా రెండేళ్ల విజయోత్సవ ర్యాలీ చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను రంగయ్య అనుచరులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే దాడికి పాల్పడిన



వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు..రెండేళ్ల విజయోత్సవ ర్యాలీ తిరుపతిలో జరుగుతుంటే రాష్ట్రం మొత్తం టీడీపీ నాయకులు పార్టీ జండాలు, కండువాలు ధరించి విజయోత్సవ ర్యాలీలు చేసుకుంటుంటే వైసీపీ గుండాలు అడ్డుకోవడం చూస్తే ప్రతిపక్షంలో కూడా దాడులకు తెగబడుతున్నారు అంటేనే వారు ఎలాంటి వ్యక్తులో అర్థం చేసుకోవాలన్నారు..నిన్నటి రోజున జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ బాధితులను పరామర్శించేందుకు వెళ్లి డబ్బులిచ్చి జనాలను తెచ్చుకుని నినాదాలు చేయించుకున్నారని, అలాంటి నాయకులను చూసి ఇక్కడ కూడా అలాగే చేయాలని ప్రయత్నిస్తున్నారని, కానీ మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నా అలాంటి విష సంస్కృతికి తావు ఇవ్వకూడదని బావించే వ్యక్తి కాబట్టి ప్రకాష్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడిన వారిపై దాడులకు ప్రయత్నించలేదని తెలిపారు..దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పీ జగదీష్ హామీ ఇచ్చారని తెలిపారు.

## చంద్రబాబు పాలనకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

**అనంతపురం, జూన్ 12, మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం నగరంలోని జీసస్ కంపాషన్ చర్చిలో బిషప్ శామ్యూల్ శ్రీనివాస్, రెవరెండ్ డాక్టర్ వి.మోషెస్ అనీల్ కుమార్, బిషప్ డాక్టర్ ఎం.జాన్సన్ బాబు ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థనా కార్యక్రమంలో క్రైస్తవ సంఘ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించిన వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని దేవుని వేడుకున్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టిడిపి క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల పెంపు, విద్యా వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే రైతుల




సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం చర్చి పాస్టర్లు చంద్రబాబు నాయకత్వానికి దేవుని ఆశీర్వాదాలు లభించాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్, పాస్టర్ ఐజక్ పలువురు క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రత్నం, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## షిరిడి సాయి ఆలయ నిర్మాణానికి దాతల ఉదార విరాళాలు

**- ఆలయ కమిటీ సభ్యులకు నగదు, చెక్కును అందజేసిన దాతలు**

**బత్తలపల్లి, జూన్ 12 మనంన్యూస్ :** మండల కేంద్రమైన బత్తలపల్లిలోని అనంతపురం-చెన్నై జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న షిరిడి సాయిబాబా ఆలయానికి భక్తులు, దాతలు ఉదారంగా విరాళాలు అందజేస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం అవుతున్న ఆలయానికి తమ వంతు సహకారంగా అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల అధిపతి సంజీవపురం ముల్లగూరు అనంతలక్ష్మి రాముడు రూ.50వేలు విరాళంగా అందించారు. బత్తలపల్లికి చెందిన జానకిరామయ్య పెద్ద కుమారుడు రంగారావు, నాగమణి దంపతులు రూ.50,116 విలువైన చెక్కును షిరిడి సాయి సేవా సంఘం సభ్యులకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలు అందించిన విరాళాలను స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు వారి సేవాభావాన్ని అభినందించారు.





షిరిడి సాయి ఆశీస్సులు దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. బత్తలపల్లిలో నిర్మితమవుతున్న ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందని, ఆలయ నిర్మాణం పూర్తయ్యేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు దాతలు అందించిన ఆర్థిక చేయూతతో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జక్కంపూడి నాగభూషణ్, ముల్లగూరు అయ్యప్ప, మదనాపు కొండన్న, వరిమడుగు ధర్మేంద్ర రెడ్డి, నెట్టెం రామాంజనేయులు, ఐచర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన ర్యాలీ...



**ధర్మవరం అర్బన్, జూన్ 12, మనం న్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తెలుగు దేశం కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిం దని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు ఎన్నికల హామీల అమలుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆలోచించారు. మెగా డీఎస్సీ కాస్తా.. దగా డిఎస్సి అయిందని ఎద్దేవా చేశారు. సామాన్యులకు అందని విధంగా ధరలు పెంచారన్నారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు భారీగా హాజరై ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, అభిమానులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు జనసేన పూర్తి సహకారం

**– నూతన అధికారులను కలిసిన కొండిశెట్టి ప్రవీణ్ కుమార్**



**బుక్కరాయసముద్రం జూన్ 12, మనం న్యూస్:** బుక్కరాయసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) గా బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాయుడు , అనంతపురం రూరల్ ఎస్పై ధరణిబాబు ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కొత్త అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రజసమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు జనసేన పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల అడ్డుకట్టకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**ధర్మవరం రైల్వే స్టేషన్ పరిసరాల్లో పర్యవేక్షణ: సీఐ రెడ్డప్ప**

**ధర్మవరం అర్బన్ జూన్ 12 మనం న్యూస్:** జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ సత్య కుమార్ ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య ప్రాంతాలు, జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలు, ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తన సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే అంశాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. డ్రోన్ నిఘా ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్-100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అవగాహన కల్పించేందుకు పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ఇందులో ప్రజల సహకారం కీలకమని సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు.





## పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**–ప్రజా సేవలో నిర్లక్ష్యం సహించం..**
**బాధ్యులపై కఠిన చర్యలు**
**–జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**





**పుట్టపర్తి, జూన్ 12మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికార యంత్రాంగానికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది హాజరు, ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కార తీరును సమీక్షించారు. స్పందన, ప్రజా ఫిర్యాదుల విభాగాలకు వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విధులకు ఆలస్యంగా హాజరయ్యే వారు, ప్రజా సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సేవే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించడం, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణంలో కొనసాగుతున్న సిమెంట్ రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపు, పన్నుల వసూళ్లలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సాంద్రత సంరక్షణకు సమష్టి కృషి అవసరం



**బళ్ళారి, జూన్ 10, మనంన్యూస్ ప్రతినిది:** అధిక దిగుబడి తో పాటు, భూమిలోని పౌష్టికాంశాల సంరక్షణకు రైతన్నలు విజ్ఞానులు, వ్యవసాయ అధికారులు అందించే సలహా సూచనలను పాటించడంతోపాటు, వాటిని సంరక్షించుకునేందుకు కోసం రైతులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సీనియర్ విజ్ఞాని, డా. మహిపాల్ చౌదరి పేర్కొన్నారు. భారతీయ మట్టి మరియు నీటి సంరక్షణ పరిశోధన సంస్థ బళ్ళారి నేతృత్వంలో శుక్రవారం తాలూకా పరిధిలోని వీరాపురం గ్రామంలో, సహజ వనరుల సంరక్షణ పై రైతుల సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పరిశోధకులు, డాక్టర్ మహిపాల్ చౌదరి సందర్భంగా మాట్లాడుతూ, భగవంతుడు మానవాళికి అందించిన సహజ వనరులైన భూమి, నీరు అవసరం మేరకు వినియోగించాలని, పంట సాగులో ఆధునిక విధానాలను అవలంబించడంతోపాటు, భూ సంరక్షణ పై ప్రధాన దృష్టి కేంద్రీకరించాలన్నారు. భూసాగులో కెమికల్స్ మరియు ఫర్టిలైజర్స్ తో పాటు, కృత్రిమ ఎరువుల వినియోగం ఎంతో అవసరం అన్నారు. పొలాలలో పంటలు కోత అనంతరం, కృత్రిమ ఎరువుల ను వ్యవసాయ సాగు సమయంలో వినియోగించాలన్నారు. భూమిలో మంచి పౌష్టికాంశాలు సంరక్షించు కోవాలని, నల్లరేగడి భూములకు అవసరమయ్యే మట్టి పరీక్షలు, పరిశోధకులు అందించే సలసూచనలను పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించడంతో పాటు మట్టిలోని పౌష్టికాంశాల సంరక్షణకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బళ్లారికి చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఆఫ్ ది సెంటర్,, డా. బి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు మేరకు తాము కేత్ బచావో,అన్న అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి రైతులకు రసాయనిక ఎరువులతో పాటు, పశువుల పెంట వినియోగించడం వల్ల భూమిలో సాంద్రత రక్షణ పై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విజ్ఞాని, డాక్టర్ రవి దుప్పల్, దా కవిత పి జాదవ్, రైతన్నలకు, హార్టికల్చర్, కోళ్ల పెంపకంతోపాటు పలు అంశాలపై వివరించారు.

## ఎస్ఐ నరేంద్ర ఔదార్యం.. క్రికెట్ విజేతలకు నగదు ప్రోత్సాహకాలు



**లేపాక్షి, జూన్ 12, మనం న్యూస్:** లేపాక్షి మండలం కొండూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన నందమూరి బాలకృష్ణ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా ఉత్సాహం నడుమ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎస్ఐ నరేంద్ర ఆటగాళ్ల ప్రతిభను అభినందిస్తూ విజేత జట్టుకు రూ. 3,000, రన్నరప్ జట్టుకు రూ. 2,000 నగదు బహుమతులను అందజేశారు. గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ నరేంద్ర పేర్కొన్నారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు సూచించారు. పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తూనే యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లు ఉత్కంఠభరిత పోరును ప్రదర్శించగా, చివరి వరకు మ్యాచ్‌లు ప్రేక్షకులను అలరించాయి. విజేతలు, రన్నరప్ జట్లకు నగదు బహుమతులు అందజేసిన ఎస్ఐ నరేంద్ర ఆటగాళ్లతో కలిసి ఫొటోలు దిగుతూ వారి విజయాలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, యువతకు ప్రోత్సాహం అందించడంలో ఎస్ఐ నరేంద్ర చూపిన చొరవ ఆదర్శప్రాయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ విజయవంతం కావడంలో తమ వంతు సహకారం అందించారు. క్రీడా స్ఫూర్తి, ఉత్సాహం, యువత ప్రతిభకు ఈ టోర్నమెంట్ ఒక మంచి వేదికగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.


## పాఠశాలలు పునః ప్రారంభం

**ఆత్మకూరు జూన్ 12 మనం న్యూస్**

ఆత్మకూరు మండలంలో పాఠశాలలు ఈ ఏడాది మండల విద్యాధికారులు ఉపాధ్యాయులుపునః ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంఈఓ నరసింహారెడ్డి రామాంజనేయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు స్వాగతం పలికారు ఏడాది విద్యారంగంలో ఉన్న స్థాయి ఫలితాలే సాధిస్తామని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీదేవి ఉపాధ్యాయులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 12:** హిందూపురం పట్టణ ప్రజల సౌకర్యార్థం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ మరియు రహదారి భద్రతను మెరుగుపరచే ఉద్దేశ్యంతో బీఎస్టీ పెట్రోల్ బంక్ సర్కిల్,అంబేద్కర్ సర్కిల్,రహమతపూర్ కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ వి.మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ఒక వారం లోపు పూర్తిస్థాయిలో అమలులోకి రానున్నాయన్నారు.

వాహనదారులు, పాదచారులు మరియు ప్రజలందరూ ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పని సరిగా గమనించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించవలసించాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ అమలులోకి వచ్చిన అనంతరం వాటిని ఉల్లంఘించిన వారిపై ప్రజాభద్రతకొరకు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ వాహనాలలో ప్రయాణం చేయాలని కోరారు.

## నేడు అగ్రహారంలో నాడప్రభు శ్రీ కెంపేగౌడ విగ్రహం ప్రతిస్టాపన

- ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ డాక్టర్ నిర్మలనందనాథ మహా స్వామిజీ
- కుంచిటి వక్కలిగర సేవా సమితి నాయకులు బి ఎల్ఆర్ (బ్రిక్స్ వీర క్యాతరాయ ఆర్వీ రఘు





**అమరాపురం, జూన్ 12,మనంన్యూస్:** నేడు శనివారం అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన అగ్రహారంలో నూతంగా ఏర్పాటు చేసిన నాడప్రభు శ్రీ కెంపేగౌడ విగ్రహ ప్రతిస్టాపన చేయనున్నట్లు అమరాపురం కుంచిటివక్కలిగా సేవా సమితి నాయకులు బి ఎల్ఆర్ (బ్రిక్స్ యజమాని వీరాక్యతరాయ,ఆర్వీ రఘు,అగ్రహారం కెంపేగౌడ యూత్స్,నాయకులు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిచుంచనగిరి సంస్థాన మఠం పిఠాదిపతులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ నిర్మలనందనాథ మహా స్వామీజీ,మంగళనాథ స్వామీజీలు హాజర వుతారన్నారు.కావున నేడు శనివారం ఉదయం 11గంటలకు జరిగే ఈ మహోత్తర కార్యక్రమానికి మండలంలోని కుంచిటివక్కలిగా కుల బందువులు,సోదర సోదరి మణులు,యూత్స్ అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ సందర్బంగా ఉదయం నుండి రాత్రి వరకు అన్న సంతర్పణ జరుగుతుందని వారు తెలియజేసారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు

-- రెండేళ్ల పాలనకు నిరసన ర్యాలీ.



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 12.** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు టీఎన్ దీపికమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చంద్రబాబు వెన్నుపోటు -- రెండేళ్ల నిరసన ర్యాలీలో చౌళూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఇదే నిరసన ర్యాలీలో పెనుకొండలో మాజీ మంత్రి - శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు- పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగిన చంద్రబాబు వెన్నుపోటు -- రెండేళ్ల నిరసన ర్యాలీలో పెనుకొండ పరిశీలకురాలు చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి నాగరాజ్, మాజీ సర్పంచ్ రాజు, లోకేష్ రెడ్డి, బొమ్మన్న గారి శివ, జేసీబీ కిట్టప్ప, గంగాధరప్ప, పైగేరి నాగరాజు, ఆటో నాగప్ప, మారుతి, ప్రకాష్ సూరి, జూలప్పతో పాటు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మస్జిద్ షెడ్ నిర్మాణానికి నిసార్ యాసీన్ రూ.43వేలు సహాయం



**కదిరి, జూన్12మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని తలుపుల మండలం, తలపుల కుమ్మరపేట మస్జిద్ ను గత రంజాన్ నెలలో కదిరికి చెందిన సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసీన్ సందర్శించిన సందర్భంగా షెడ్ నిర్మాణం అవసరం ఉందని మసీదు పెద్దలు తన దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా సాధ్యమైన తొందరగా నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చును తనవంతుగా ఇస్తానని నిసార్ యాసీన్ మాట ఇవ్వడం జరిగింది. శుక్రవారం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 43 వేల రూపాయల చెక్కును మస్జిద్ పెద్దలకు అందివ్వడం జరిగినది. ఈ సందర్భంగా తలువుల మాజీ సర్పంచ్ ఫయాజ్, ఇస్మాయిల్, బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నిసార్ యాసిన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అభినందిస్తూ అల్లాహ్ ఆయనకు తగినంత శక్తి ఇవ్వాలని తెలియజేశారు. మహబూబ్ బాషా,వసీం యాసిన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటుపై కదంతొక్కిన జనం

- కూటమి ప్రభుత్వ పాలనతీరుకు వ్యతిరేకంగా నినాదాలతో దద్దరిల్లిన మడకశిర
- వైసిపి భారీ ర్యాలీ ప్రజాగర్జన సూపర్ సక్సెస్



**మడకశిర,జూన్ 12 మనంన్యూస్:** ఏపీలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పట్ల,కూటమి ప్రభుత్వ పాలన తీరుకు వ్యతిరేకంగా వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీలో జనం నేను సైతం అంటూ కదం తొక్కారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల నినాదాలతో మడకశిర దద్దరిల్లిశీది.రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు మడకశిర నియోజకవర్గంలో శుక్రవారం వారం చేపట్టిన భారీ ర్యాలీ ప్రజాగర్జనకు వేలాదిమంది జగనన్న సైనికులు జై కొట్టడంతో నిరసన ర్యాలీ సూపర్ సక్సెస్ కావడంతో వైసిపి శ్రేణుల ఆనందానికి అవదులే లేక పోయింది. మడకశిర పట్టణంలోని వైసిపి కార్యాలయం నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటుపై నినాదాలతో జనం కదం తొక్కారు.వైఎస్ఆర్ సర్కిల్ లో దివంగత మహా నేత,అపార భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంనకు వైసిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా మాజీ ఎమ్మెల్యే వై టి ప్రభాకర్ రెడ్డి,పార్టీ ఇంచార్జ్ ఈరలక్కప్ప,వైసిపి కుంచిటి వక్కలిగా అనుబంధ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రంగేగౌడ్,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రభుత్వశీ ఏర్పాటు చేసి దాదాపుగా రెండు సంవత్సరాలు గడిచినప్పటికి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తుంగలో తొక్కేసి వెన్నుపోటు పొడిచారని వారు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అన్న నినాదంతో సూపర్ సిక్స్ పథకాలకు గాంధీ కొడుతూ చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని వారు స్పష్టం చేసారు. మహిళలకు నెలకు రూ 1500, నిరుద్యోగులకు నెలకు రూ 3 వేలు ఇవ్వకుండా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ చంద్రబాబు ప్రజలను మోసం చేశారని వారు విరుచుకు పడ్డారు. ఏపీ 4అజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగశీనకు తిలోకదాలుఇచ్చి నారా లోకేష్ బాబు రచించిన రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ పాలనను గాలికి వదిలేసి వైసిపి శ్రేణులపై దాడులు చేస్తూ వేదిస్తున్నారని వారు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, తాలూకా యువజన అధ్యక్షుడు శేషాద్రి, తాలూకా బూత్కమిటి అధ్యక్షుడు మల్లికార్జున, నియోజక వర్గంలోని మండల కన్వీనర్లు శ్రీరాములు, త్రిలోక్ నాథ్,యాంజేరగౌడ, సంతోష్, స్టూడియో శ్రీనివాస్, గ్రామపంచాయతీ అధ్యక్షులు, గ్రామపంచాయతీకి సంబంధించిన వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు జగననన్న సైనికులు వేలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుంది : మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య




**ధర్మవరం అర్బన్, జూన్ 12, మనం న్యూస్:** యోగాభ్యాసం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి డీఎస్పీ నర్సింగప్ప మాట్లాడుతూ యోగాకు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని సూచించారు.యోగ మాస్టర్లు నరసింహులు, సోమశేఖర్ రెడ్డి, తిరుపతయ్య, ఈశ్వరయ్య, లక్ష్మయ్య, రామన్న తదితరులు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి పలు ఆసనాలను ప్రదర్శించారు.యోగాభ్యాసానికి వయస్సుతో సంబంధం లేదని, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ యోగా చేయవచ్చునితెలిపారు.పట్టణంలోని వివిధ యోగా కేంద్రాలకు చెందిన శిష్య బృందాలు, యోగా సాధకులు కలిపి సుమారు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం యోగాను అలవాటు చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేయగా, యోగా ఆరోగ్య పరిరక్షణకు ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు.

# రాయలసీమ రైతుల కన్నీళ్లపై అమరావతి నిర్మాణం

- మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్...
- చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

**శింగనమల జూన్ 12 మనం న్యూస్:** రాయలసీమ రైతుల కన్నీళ్ల మీద అమరావతిని నిర్మిస్తున్నారని మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. నిజమైన రాయలసీమ రైతులైతే అమరావతి నిర్మాణాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా సింగనమల మండల కేంద్రంలోని దర్గా నుంచి ఆత్మరాముడి దేవాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్‌తో పాటు నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. కూటమి నాయకులు సినిమా ప్రచారంలా "సూపర్ సిక్స్ -- సూపర్ హిట్" అని చెప్పుకుంటున్నారని, కానీ ప్రజలకు మాత్రం ఆ హామీలు అంద లేదని విమర్శించారు. సినిమా ఫ్లాప్ అయినా హిట్ అని చెప్పుకున్నట్లే కూటమి ప్రభుత్వం కూడా తమ వైఫల్యాలను విజయాలుగా ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. 50 ఏళ్లు దాటిన అర్హులైన పలువు రికి పింఛన్లు అందడం లేదని, ఉన్న పింఛన్లను కూడా తొలగించడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు.రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందడం లేదని, రాయలసీమకు సాగునీటి సమస్యలు ఇంకా పరి ష్కారం కా లేదన్నారు. రైతులు పండించిన పంటలు ఎండిపో తున్నా వారిని ఆదుకునే చర్యలు చేపట్టకుండా కూటమి నాయకులు కేవలం మాటలకే పరిమితమవుతు న్నారని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పట్ల చూపిన విశ్వాసం, సంక్షేమ పాలన పట్ల ఉన్న నమ్మకంతోనే ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారని శైలజానాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి ప్రజల కోసం పనిచేయాలని కూటమి నాయకులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మెగా డీఎస్సీ 2025పై తప్పుడు ప్రచారాలు మానుకోండి - టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లుమర్రి వినయ్

**మడకశిర,జూన్ 12,మనంన్యూస్:**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు చర్యలు చేపడుతోందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లుమర్రి వినయ్ తెలిపాడు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025 నియామక ప్రక్రియపై వైసిపి ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించిందని, నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి పలు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ కోర్టులు ప్రభుత్వ చర్యలకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయడం ఒక రికార్డు అన్నారు. దీనివల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించిందన్నారు.

నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నవారు సంబంధిత ఆధారాలతో కోర్టులను ఎందుకు ఆశ్రయించలేదని వినయ్ ప్రశ్నించారు. ప్రభుత్వం చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ నియామక ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. నిరుద్యోగుల్లో అనవసరమైన అనుమానాలు సృష్టించడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని కొందరు ప్రయత్నిస్తున్నారని అయన విమర్శించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారని అయన గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో ఎలాంటి వివాదాలు, పేపర్ లీకేజీలు లేకుండా నియామక ప్రక్రియను పూర్తి చేశారన్నారు. 2025 ఆగస్టు 2న ఉపాధ్యాయ అర్హత నియామక పరీక్షలు పారదర్శకంగా నిర్వహించబడ్డాయన్నారు. ఆగస్టు 22న అభ్యర్థుల మార్కులు, ర్యాంకులు, ఇతర వివరాలను ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచి అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 డిసెంబర్‌లో కొత్త స్పోర్ట్స్ పాలసీని అమలు చేసిందని అయన తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్లు పెంచడంతో 431 పోస్టులు కేటాయించగా, సుమారు 3,600 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీ నిబంధనల ప్రకారం అర్హుల ఎంపిక జరిగిందని అయన వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన క్రీడల జాబితా ప్రకారమే నియామకాలు నిర్వహించామని ప్రభుత్వం స్వయంగా ఎలాంటి కొత్త క్రీడలను చేర్చలేదని స్పష్టం చేశారన్నారు.గత ప్రభుత్వ హయాంలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ, పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన నోటిఫికేషన్ ద్వారా పరిమిత సంఖ్యలో పోస్టులు మాత్రమే భర్తీ చేయడానికి ప్రయత్నించారన్నారు.టెట్, డీఎస్సీ పరీక్షల నిర్వహణలో తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అయన అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనను మెగా డిఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపించడంలో నిజం లేదని వినయ్ తేల్చి చెప్పారు.





## దళారులను బ్యాంకులోకి రానీయకండి

**వడ్డీ కట్టించుకొని క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేసుకోవాలి**

**జిల్లా తెలుగుదేశం నాయకులు మల్లికార్జున తిప్పయ్య**

**బెలుగుప్ప జూన్ 12 మనం న్యూస్ :** దళారులను బ్యాంకు లోనికి రాకుండా చూడాలని, వడ్డీ కట్టించుకుని బ్యాంకు లోన్లు నిన్నే వాళ్ళు చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మల్లికార్జున తిప్పయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ కలిసి రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని స్థానిక యూనియన్ బ్యాంక్ నందు రైతులకు రుణాలు రెన్యువల్ కు వడ్డీ, మాత్రమే కట్టించుకునిరెన్యువల్ చేయాలని బ్యాంక్ అధికారులతో టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య తెలిపారు. బెలుగుప్ప మండల రైతులు పంటలు లేక రైతులు పెట్టుబడులకే ఇబ్బంది పడుతున్నారని, అలాంటి సమయంలో బ్యాంక్ అధికారులు క్రాప్ లోన్లు రెన్యువల్ కోసం అసలు, వడ్డీ అంటే కట్టలేకపోతున్నారని, అలాంటి సమయంలో దళారులు నమ్ముకోవాల్సి వస్తుందని, దళారులు రైతులతో లక్షకు 1500రూ ప్రకారం వడ్డీ వసూలు చేస్తున్నారని అది రైతులు కట్టలేక పోతున్నారని, ఈ పరిస్థితులు గమనించి వడ్డీ మాత్రం కట్టించుకొని రెన్యువల్ చేయాలని అధికారులకు తెలపడం జరిగింది, ఈ పరిస్థితుల్ని దళారులు అనుకూలం చేసుకొని రైతులను దోచుకుంటున్నారన్నారు. బ్యాంకులో వారి ప్రమేయం లేకుండా చర్యలు తీసుకొవాలని,బ్యాంకులో దళారుల కు అడ్డుకట్టువేయాలని కోరారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు.. ప్రజలకు మోసాల పాలన

**--పెనుకొండలో ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ భారీ నిరసన ర్యాలి**



**పెనుకొండ జూన్ 12 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. "సూపర్ సిక్స్" హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వాటి గురించి మాట్లాడటానికే వెనుకాడుతోందన్నారు. రైతులు, యువత, మహిళలు, పేదల ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని చెప్పి అప్పుల ఊబిలోకి నెట్టారని, యువతకు ఉద్యోగాల పేరుతో మోసం చేశారని, మహిళలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో కోతలు విధించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల విశ్వాసానికి వెన్నుపోటు పొడిచిన ఈ ప్రభుత్వానికి తగిన సమయంలో ప్రజలే తీర్పు చెబుతారని ఉషాశ్రీచరణ్ హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే వైఎస్సార్సీపీ లక్ష్యమని, పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై వారి సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ వాల్మీకి కార్పొరేషన్ మాజీ చైర్మన్, వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, పెనుగొండ నియోజకవర్గం యూత్ లీడర్ సల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు నాగలూరు బాబు, శ్రీకాంత్ రెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రొద్దం నారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కురబవాండ్లపల్లి కేశవ, కొండల రాయుడు, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశులు, చిన్నంజి, తులసి ప్రసాద్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసిపి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతారాజు ఆధ్వర్యంలో భారీగా జనం

**అమరాపురం,జూన్ 12,మనంన్యూస్:**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు శుక్రవారం మడకశిరలో తలపెట్టిన చంద్రబాబు రెండేళ్లు వెన్నుపోటుపై భారీ ర్యాలీకి వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలు కూరు కాంతారాజు ఆధ్వర్యంలో అమరాపురం మండలంనుండి భారీ ఎత్తున ద్విచక్రవాహనాలలో వేలాది మంది జగనన్న సైనికులు మడకశిరకు భారీ ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొనేందుకు విచ్చేసిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులకు కాంతరాజు ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్,ఎంపీపీ ఆర్.ఈరన్న,ఎంపీటీసీలు,మండలంలోని మాజీ సర్పంచులు,మండల యూత్ విభాగం అధ్యక్షుడు మల్లి కార్జున,బిసి సెల్ విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,తదితరులు నాయకులు,అధిక సంఖ్యలో అభిమానులు మడకశిరకు మోటర్ సైకిళ్ళు ర్యాలీగా తరలి వెళ్లారు.

## విజయోత్సవ సభకు రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర,జూన్ 12, మనంన్యూస్:**



తిరుపతిలో శుక్రవారం జరిగిన కూటమి ప్రభుత్వ సుపరిపాలన స్వర్ణఆంధ్ర రెండేళ్ల విజయోత్సవ సభకు రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన శుక్రవారం సాయంత్రం మడకశిర మీడియా మిత్రులతో అయన ఫోన్లో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో ఇది సువర్ణ అధ్యాయమన్నారు.అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల దీవెనలు,ఆశీస్సులతో విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకోవడం హర్షించ దగ్గ విషయమన్నారు.ఈ నవ నిర్మాణంలో అండగా నిలిచిన ప్రజలకు,ప్రతి ఒక్కరికి చైర్మన్ లక్ష్మీనారాయణ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.




## కడప సెంట్రల్ జైలులో బాలల స్థితి గతులపై ఆరా

**- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి**



**మడకశిర, జూన్ 12, మనం న్యూస్:** కడప సెంట్రల్ జైలులో బాలల స్థితి గతుల పట్ల శుక్రవారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆరా తీశారు.వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కడప సెంట్రల్ జైలును అయన అధికారులతో కలసి సందర్శించారు. జైలులో ఉన్న మహిళా ఖైదీలతో పాటు నివసిస్తున్న చిన్నారులకు అందుతున్న సదుపాయాలు, పోషకాహారం, వైద్య సేవలు, విద్యా, వినోద కార్యక్రమాలపై ఆరా తీశారు.బాలల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం జైలు అధికారులతో సమావేశమై బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చించి తగిన సూచనలు,సలహాలునిచ్చారు. ఖైదీల సంక్షేమంతో పాటు వారితో నివసించే చిన్నారుల హక్కులు, ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి వ్యవస్థపై ఉందన్నారు. జైలులో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ఖైదీల పునరావాసం, సమాజంలో గౌరవప్రదమైన పునఃస్థాపన కోసం మరింత కృషి చేయాలని అధికారులను డాక్టర్ శ్రీనివాస మూర్తి కోరారు.




## రక్తానికి కులం లేదు, మతం లేదు స్వచ్ఛంద రక్తదానానికి యువత ముందుకు రావాలి

**గుత్తి , జూన్ 12 (మనం న్యూస్ ):** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంతకల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో గుంతకల్ రెవెన్యూ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యుడు ఎస్. హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ రక్తదాన శిబిరంలో గుంతకల్ ఎమ్మార్వో రమాదేవి, రెవెన్యూ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రాణం పోసే శక్తి రక్తదానానికి ఉందన్నారు. రక్తానికి కులం, మతం అనే భేదాలు లేవని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదానమని పేర్కొంటూ, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్రరావు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పవిత్ర ప్రజ్ఞ, ల్యాబ్ టెక్నీషియన్లు సత్య, ఉమాసాయి, మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, మున్సిపల్ అధికారులు వినయ్ కుమార్, ఆదినారాయణ, సుధీంద్ర పాల్, కిషోర్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది జాషువా, హేమల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**-14 ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం**

**పరిగి (మనం న్యూస్) జూన్ 12 :** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి, రొద్దం మండలాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 14 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.



పరిగి పోలీస్ స్టేషన్ పరిధితో పాటు రొద్దం పోలీస్ స్టేషన్ సరిహద్దు ప్రాంతాల్లో పరిగి ఎస్సై, రొద్దం ఇన్‌చార్జ్ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 14 ట్రాక్టర్లను గుర్తించి జప్తు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజలు కూడా చట్టవిరుద్ధమైన ఇసుక రవాణా సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించారు.

## గుత్తి రైల్వే ఇన్స్టిట్యూట్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గుత్తి, జూన్ 12 (మనం న్యూస్ ):** గుత్తి పట్టణంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే ఇన్స్టిట్యూట్ అధ్యక్షులు నబిరసూలు, సీనియర్ న్యాయవాది నవీన్ కోచర్ హాజరయ్యారు.
అతిథులు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్య భావన మరియు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, రైల్వే సిబ్బంది, క్రీడాభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.






## ఆకస్మిక తనిఖీలతో పోలీస్ వ్యవస్థపై ఎస్పీ ఫోకస్

**-కొత్తచెరువు పోలీస్ స్టేషన్, ధర్మవరం డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ**
**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 12మనం న్యూస్ :** జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ శుక్రవారం కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌తో పాటు ధర్మవరం డీఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, కార్యాలయాల నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది





హాజరు, పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని సూచించారు.
ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.
అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు రాత్రి వేళల్లో గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా కొనసాగిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

## యోగా తోనే మంచి ఆరోగ్యం సాధ్యం

**– ఎంపీడీఓ రామారావు**

**అమరాపురం,జూన్ 12, మనంన్యూస్:** ప్రతి రోజు యోగా తోనే మంచి ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న పురస్కరించుకొని అమరాపురం మండల కేంద్రంలో "యోగాంధ్ర" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని, యోగా ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. చిన్న వయసులోనే చాలామంది షుగర్, బీపీ వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం





చేశారు. సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, అలాగే ఆహార పదార్థాల్లో అధికంగా రసాయనాల వినియోగం కారణంగా ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారన్నారు. యోగా ద్వారా ఆరోగ్య సమస్యలను చాలావరకు నివారించవచ్చని అయన సూచించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో "యోగాంధ్ర" కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లే విధంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ శివన్న, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులు, వీఆర్‌వోలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి స్టోర్ డీలర్ మృతి...

**ధర్మవరం అర్బన్ జూన్ 12, మనం న్యూస్:** ధర్మవరం పట్టణంలోని పీఆర్‌టీ వీధికి చెందిన గుద్దిటి అనిల్ కుమార్ (స్టోర్ డీలర్) గురువారం రాత్రి రైలు కింద పడి మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం, డిఎల్ ఆర్ కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఈ ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు. అనిల్ కుమార్ మృతికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు







దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

**ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శ...**

తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడు ధర్మవరం పట్టణానికి చెందిన మిత్రుడు గుద్దిటి అనిల్ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న అనిల్ లేని లోటు తీర్చలేనిది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. కుటుంబ సభ్యులను పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తప్పకుండా బాధ్యత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, సంధా రాఘ రాఘవ, పురుషోత్తం గౌడ్, తదితరులు ప్రమర్శించారు.